పల్లవి : ఏమ్ సందేహం లేదు ఆ అందాల నవ్వే ఈ సందడ్లు తెచ్చిందే.
ఏమ్ సందేహం లేదు ఆ కందేటి సిగ్గే ఈ తొందర్లు ఇచ్చింది.
ఏమ్ సందేహం లేదు ఆ గంధాల గొంతే ఆనందాలు పెంచింది.
నిమిషం నేల మీద నిలవని కాలిలాగ మది నిను చేరుతోందె చిలకా
తనకొక తోడు లాగ వెనుకనె సాగుతోంది హృదయము రాసుకున్న లేఖా.......
ఏమ్ సందేహం లేదు ఆ అందాల నవ్వే ఈ సందడ్లు తెచ్చిందే.
ఏమ్ సందేహం లేదు ఆ కందేటి సిగ్గే ఈ తొందర్లు ఇచ్చింది.

చరణం 1: వెన్నెల్లో వున్నా వెచ్చంగా వుంది నిన్నే ఊహిస్తుంటే.
ఎందరిలో ఉన్నా ఏదోలా ఉంది నువ్వే గుర్తొస్తుంటే.
నా కళ్ళల్లోకొచ్చి నీ కళ్ళాపి చల్లి ఓ ముగ్గేసి వెళ్లావే.
నిదురింక రాదు అన్న నిజమును మోసుకుంటు మది నిను చేరుతోందె చిలకా
తనకొక తోడు లాగ వెనుకనె సాగుతోంది హృదయము రాసుకున్న లేఖా.......
వెన్నెల్లో వున్నా వెచ్చంగా వుంది నిన్నే ఊహిస్తుంటే.
ఎందరిలో ఉన్నా ఏదోలా ఉంది నువ్వే గుర్తొస్తుంటే.

చరణం 2: నీ కొమ్మల్లో గువ్వ ఆ గుమ్మంలోకొచ్చి కూ అంటుంది విన్నావా.
నీ మబ్బుల్లో జల్లు ఆ ముంగిట్లో పూలు పూయిస్తే చాలన్నావా.
ఏం అవుతున్నా గాని ఏమైన అయిపోని ఏం పర్వాలేదన్నానా.
అడుగులు వెయ్యలేక అటు ఇటు తేల్చుకోక సతమతమైన గుండె గనుకా
అడిగిన దానికింక బదులిక పంపుతుంది పదములు లేని మౌన లేఖా.........



Contributed By: Dodda Joseph Abhishek

www.telugulyrics.org